ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16
శనివారం 17 మార్చి 2018

బయోటెక్నాలజీ విద్యార్థులకు..

# మంచి ఉద్యోగావకాశాలు



- జేఎన్టీయూకే ఎంటెక్ బయోటెక్నాలజీ, పీహెచ్‌డీ పరిశోధనల విభాగాధిపతి డాక్టర్ మాలోతు రమేష్






**జేఎన్టీయూకే:** బయోటెక్నాలజీ పూర్తిచేసిన విద్యార్థులకు ఐదేళ్లతో పోల్చితే ప్రస్తుతం ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయని జేఎన్టీయూకే ఎంటెక్ బయోటెక్నాలజీ, పీహెచ్‌డీ పరిశోధనల విభాగాధిపతి డాక్టర్ మాలోతు రమేష్ తెలిపారు. రెండేళ్ల వ్యవధిగల ఈ కోర్సులో మొత్తం 25 సీట్లు ఉంటాయని, వాటిలో 18 సీట్లు ఏపీపీజీఈసెట్ ద్వారా ఏడు సీట్లను పరిశ్రమలకు సంబంధించిన స్పాన్సర్డ్ కోటాలోను భర్తీచేస్తామన్నారు. ఈ కోర్సులో చేరేందుకు బీటెక్ బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, బయోమెడికల్ ఇంజనీరింగ్, బీఫార్మసీ, ఎంఎస్సీలో ఏదైనా లైఫ్‌సైన్సెస్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ కోర్సుచేసిన విద్యార్థులు వివిధ రకాల కంపెనీల్లో పరిశోధనావిభాగాల్లో ఉద్యోగాలు పొందారన్నారు. బయోకాన్, మైలాన్, రెడ్డీల్యాబ్స్ వ్యవసాయాధార పరిశ్రమల్లో పనిచేస్తున్నారని, ఇటీవల వైద్యరంగంలోను పెనుమార్పులు సంభవిస్తున్నాయని చెప్పారు. ఫార్మాస్యూటికల్స్‌కు సంబంధించిన ఉత్పత్తుల స్థానంలో బయోటెక్నలాజికల్ ఉత్పత్తులు పెరుగుతున్నాయని, ఈ రంగం శరవేగంగా పుంజుకుంటోందన్నారు. అగ్రికల్చర్ బయోటెక్నాలజీ దీన్ని ఉపయోగించుకుని ఆక్వాకల్చర్‌లో కూడా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ముఖ్యంగా ఏపీలో ఎక్కువ కళాశాలలు ఈ విభాగాన్ని ప్రారంభించేందుకు చొరవ తీసుకుంటే ఎక్కువ మంది విద్యార్థులకు సహాయపడతుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో కూడా బీటెక్‌లో బయోటెక్నాలజీ కోర్సును ప్రారంభిస్తే అనేకమంది విద్యార్థులకు పరిశోధనావిభాగాల్లో ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. జేఎన్టీయూకేలోనూ, అనుబంధ కళాశాలల్లోనూ బీటెక్‌లో బయోటెక్నాలజీ కోర్సును ప్రారంభిస్తే బాగుంటుందన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్‌టెక్నాలజీ(డీఎస్‌టీ), సైన్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు, యూజీసీ ద్వారా 2010నుంచి ఇప్పటివరకూ రూ.7కోట్ల నిధులు సమీకరించి అత్యాధునిక పరికరాలను సమకూర్చి వాటి ద్వారా ఈ విభాగాల్లో ఇప్పటివరకూ ఆరు పేటెంట్ హక్కులు పొందామని డాక్టర్ రమేష్ తెలిపారు.